



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, జనవరి 7, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## సోషల్ మీడియాలో రెచ్చిపోతే

# ఇక కఠిన చర్యలే



- సోషల్ మీడియాలో విద్వేషపూరిత వ్యాఖ్యలపై కఠిన చర్యలు
- సద్విమర్శలను స్వాగతిస్తాం, కుట్రపూరిత పోస్టులను సహించబోమన్న లోకేశ్
- మహిళలపై అసభ్య పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా
- ఇతర దేశాల చట్టాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచన

2లో



# కవిత రాజీనామాకి ఆమోదం

- కవిత రాజీనామాకు మండలి చైర్మన్ ఆమోదం
- ఇటీవల ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత
- నిజామాబాద్ లోకల్‌బాడీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కవిత

కల్వకుంట్ల కవిత తన ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా అంశం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.. అయితే.. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె, తన రాజీనామా లేఖను ఇప్పటికే

- మిగతా 2వ పేజీలో



## హామీల హంగామా

# హంగర్ పాలన

- వాగ్దానాలపై తిరుగుబాటు
- రేవంత్ పాలనపై కేటీఆర్
- రాహుల్ పాత్రపై ఘాటు వ్యాఖ్యలు
- కేసీఆర్‌తో పోలికే అవమానం అన్న బీఆర్ఎస్
- రాష్ట్రం అయోమయంలో ఉందన్న విమర్శ
- అధికార కాంగ్రెస్‌పై రాజకీయ దాడి
- అసహన స్వరం పెంచుతున్న ప్రతిపక్షం
- ప్రజల విశ్వాసమే అసలైన ప్రశ్న

హైదరాబాద్ : అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు, నిరుద్యోగులకు, కౌలుదారులకు ఇచ్చిన ప్రతి హామీ గాలిలో కలిసిపోయిందని ఆయన ఆరోపించారు. రైతుబంధును రూ.15 వేలుగా పెంచుతామన్న మాట, ప్రతి పంటకు బోనస్ ఇస్తామన్న ప్రకటన, రెండు లక్షల ఉద్యోగాల హామీఇవన్నీ ప్రజలను నమ్మించి మభ్యపెట్టడానికేనని విమర్శించారు. రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. ఆయన నాయకుడు కాదని, ముందుగా ఇచ్చిన స్క్రిప్టును చదివే రీడర్ మాత్రమేనని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా ఒకే మాటలు, ఒకే హామీలతో ప్రజలను మోసం చేసే రాజకీయ శైలికి రాహుల్ ప్రతీకగా మారారని వ్యాఖ్యానించారు. ప్రజలకు జవాబుదారీతనం లేకుండా వాగ్దానాలు చేయడం నేరమైతే ముందుగా బాధ్యత వహించాల్సింది ఆయనేనని

- మిగతా 2వ పేజీలో

## ఆరోపణలకైనా.. విచారణకైనా

# వెనుకాడం



- లేఖ వస్తే చాలూ౦ నిమిషాల్లోనే విచారణ
- హిల్ట్‌పై రాజకీయ దుమారం, ప్రభుత్వ సవాల్
- కాలుష్యమే కేంద్రబిందువు, భూములు కాదు
- గత పాలనల నిర్ణయాలే నేటి వివాదానికి మూలం
- ఆదాయంఉపారదర్శకతపై ప్రభుత్వం లెక్కలు
- పరిశ్రమల తరలింపు అనివార్యతగా మారిన నగరం
- ఆరోపణల మధ్య నిలిచిన పాలసీ
- భవిష్యత్ తరాల ఊపిరికే అసలైన పరీక్ష

హైదరాబాద్ : గాలి మెల్లగా విషంగా మారుతోంది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయిని దాటుతున్న వేళ, పరిశ్రమలుఉపర్యావరణం మధ్య సంతులనం ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో నగర పారిశ్రామికవాడల భూముల వినియోగ మార్పిడిపై రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. హిల్ట్ పాలసీ చుట్టూ సాగుతున్న ఆరోపణలకు తెరదించాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శాసనసభ వేదికగా స్పష్టమైన సవాల్ విసిరారు. 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన ప్రతి భూ వినియోగ మార్పిడిపైనా విచారణకు ప్రభుత్వం సిద్ధమేనని తేల్చిచెప్పారు. ప్రతిపక్షలు ఆరోపణలతో సరిపెట్టుకోకుండా అధికారికంగా లేఖ ఇస్తే, అదే క్షణం ఏ విచారణ సంస్థకైనా బాధ్యత అప్పగిస్తామని భట్టి ప్రకటించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. హిల్ట్ పాలసీ పేరిట రాష్ట్రంలో భారీ భూదోపిడీ జరుగుతోందన్న విమర్శలకు సమాధానంగా ఈ వ్యాఖ్యలు వచ్చాయి. ఆరోపణలు చేయడం సులువు కానీ, నిజాలను వెలికితీయడానికి విచారణను ఎదుర్కోవడమే అసలైన ధైర్యమని ప్రభుత్వం భావిస్తోంది.

భట్టి ప్రసంగంలో ప్రధానంగా గత ప్రభుత్వాల నిర్ణయాలపైనే దృష్టి పెట్టారు. బీఆర్ఎస్ పాలనలో లీజు భూములను ఫ్రీహోల్డ్‌గా మార్చి, అనుకూల వ్యక్తులకు పారిశ్రామిక భూములు అప్పగించారని ఆయన ఆరోపించారు. అప్పటి విధానాల వల్ల రాష్ట్ర ఖజానాకు వేల కోట్ల నష్టం వాటిల్లిందని, అదే భూములపై హిల్ట్ పాలసీ అమలైతే ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం వచ్చేదని లెక్కలు వివరించారు. హిల్ట్ కింద భూముల యాజమాన్యం ప్రభుత్వానికి చెందదని, కేవలం వినియోగ మార్పిడికి మాత్రమే ఫీజులు వసూలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ద్వారా దాదాపు 4,780 ఎకరాల భూములకు మార్పిడి అవకాశం కల్పించి రూ.10,776 కోట్ల ఆదాయం సమకూరుతుందని భట్టి తెలిపారు. ఇదే గత విధానాల ప్రకారం జరిగి ఉంటే వందల కోట్లకే పరిమితమయ్యేదని పేర్కొన్నారు. ఈ సంఖ్యలే హిల్ట్ పాలసీ పారదర్శకతకు నిదర్శనమని ప్రభుత్వం వాదిస్తోంది. భూములు అమ్మడం కాదు, కాలుష్యాన్ని తగ్గిస్తూ రాష్ట్రానికి ఆదాయం తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ వివాదానికి అసలు కేంద్రబిందువు మాత్రం కాలుష్యమేనని ప్రభుత్వం చెబుతోంది. హైదరాబాద్‌లో వాయు కాలుష్యంలో 51 శాతం పరిశ్రమల వాటా ఉండటం పరిస్థితి తీవ్రతను చూపిస్తోంది. ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి తరలించడమే తప్పనిసరి మార్గమని భట్టి వెల్లడించారు. ప్రత్యామ్నాయ పారిశ్రామికవాడలు సిద్ధంగా ఉన్నాయని, కార్మికుల ఉపాధికి ఎలాంటి భంగం కలగనివ్వమని హామీ ఇచ్చారు. హిల్ట్ పాలసీపై మంత్రివర్గంలోని ఇతర నేతలూ అదే స్థాయిలో స్పందించారు. ఇది కేవలం విధాన నిర్ణయం కాదని, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చే దీర్ఘకాలిక

- మిగతా 2వ పేజీలో



## ఇప్పుడే ఆలోచించకపోతే ఊపిరి ఆడని నగరంగా

# హైదరాబాద్

- కాలుష్యం మౌనంగా చుట్టేస్తోంది
- పరిశ్రమలే భవిష్యత్‌కు ప్రమాదంగా మారుతున్నాయి
- ఇప్పటి నిర్లక్ష్యం రేపటి వ్యాధులకు బీజం
- ప్రతి ఇంట్లో ఆస్పత్రి అవసరమయ్యే పరిస్థితి
- భవిష్యత్ తరాల శ్వాసకోసమే కొత్త విధానం
- పారిశ్రామిక భూముల మార్పిడిపై ప్రభుత్వ స్పష్టత
- అసత్య ప్రచారాలతో ప్రజలను భ్రమింపజేస్తున్నారు
- పర్యావరణమే అసలైన అభివృద్ధి: ప్రభుత్వ వాదన

హైదరాబాద్ : హైదరాబాద్ ఒకప్పుడు ప్రశాంతమైన నగరం. ఇప్పుడు మాత్రం మెల్లగా ఊపిరాడని మహానగరంగా మారుతోంది. ఈ మార్పు మనకు కనిపించకపోయినా, దాని ప్రభావం మాత్రం ప్రతీ ఇంటి గుమ్మం దాటుతోంది. గాలిలో కలుస్తున్న విషవాయువులు, భూగర్భ జలాల్లోకి చేరుతున్న రసాయనాలు, నివాస ప్రాంతాల మధ్య నడుస్తున్న ఫ్యాక్టరీలౌ ఇవన్నీ కలిసి నగరాన్ని నెమ్మదిగా అనారోగ్య బాట పట్టిస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు శాసనసభ వేదికగా హెచ్చరించారు. ఇప్పుడే నిర్ణయాలు తీసుకోకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీలా మారడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు నగర శివార్లుగా భావించిన బాలానగర్, సనత్‌నగర్, ఉప్పల్, జీడిమెట్ల, చర్లపల్లి వంటి ప్రాంతాలు ఇప్పుడు గట్టిగా జనసాంద్రత పెరిగిన నివాస ప్రాంతాలుగా మారాయి. కానీ, అక్కడే

- మిగతా 2వ పేజీలో

# ఇప్పుడే ఆలోచించకపోతే ఊపిరి ఆడని నగరంగా హైదరాబాద్



దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పరిశ్రమలు ఇప్పటికీ అదే విధంగా పనిచేస్తున్నాయి. అప్పట్లో నగర అభివృద్ధికి అవి అవసరంగా కనిపించినా, ఇప్పుడు మాత్రం అవే ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల నుంచి వెలువడే పొగ, వ్యర్థాలు నేరుగా ఇళ్లలోకి చొచ్చుకుపోతుండటమే కాదు, భూమి లోపలికి వెళ్లి భవిష్యత్ తరాలను కూడా ప్రభావితం చేసే స్థాయికి చేరాయని మంత్రి వివరించారు. పారిశ్రామిక ప్రాంతాల్లోని భూగర్భ జలాల్లో లీడ్, మెర్క్యురీ, ఆర్సెనిక్ వంటి భారలోహాలు సాధారణ స్థాయికి వేల శాతం ఎక్కువగా ఉన్నాయని శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్న విషయం సభలో ప్రస్తావనకు వచ్చింది. ఇవి తక్షణ ప్రభావం చూపకపోయినా, దీర్ఘకాలంలో జన్యుపరమైన మార్పులకు కూడా దారితీయవచ్చన్న ఆందోళన వ్యక్తమైంది. భోపాల్ గ్యాస్ లీక్, విశాఖ ఎల్జీ పాలిమర్స్ ప్రమాదాలు ఒక్క క్షణ నిర్లక్ష్యం ఎంతటి విపత్తుగా మారుతుందో దేశానికి ఇప్పటికే చూపించాయని శ్రీధర్‌బాబు గుర్తు చేశారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు హైదరాబాద్ పారిశ్రామిక భూముల బదలాయింపు విధానం, అంటే 'హిల్ట్'ను ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇది కేవలం భూముల మార్పిడి పాలసీ మాత్రమే కాదని, నగర భవిష్యత్ ఆరోగ్యాన్ని కాపాడే చర్యగా మంత్రి పేర్కొన్నారు. నగర పరిధిలో కాలుష్యం సృష్టిస్తున్న పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి తరలించడమే దీని ప్రధాన లక్ష్యం. ఇలా చేస్తే నివాస ప్రాంతాలు ఊపిరి పీల్చుకుంటాయని, పరిశ్రమలకు కూడా అవసరమైన మౌలిక వసతులతో కూడిన కొత్త ప్రాంతాలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానం పూర్తిగా స్వచ్ఛందమని, ఎవరిపైనా బలవంతం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. భూములు ప్రభుత్వానికి చెందినవని, వాటిని అమ్మేస్తున్నారన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని మంత్రి తేల్చి చెప్పారు. ఆయా పరిశ్రమల యజమానులకే ఆ భూములపై హక్కులు ఉంటాయని, వారు కోరుకుంటేనే మార్పిడి జరుగుతుందని వివరించారు. టీజీ–ఐపాస్ పోర్టల్ ద్వారా నిర్ణీత కాలవ్యవధిలో దరఖాస్తులు స్వీకరిస్తామని, పారదర్శకంగా ప్రక్రియ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ విధానంపై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న విమర్శలు రాజకీయ లబ్ధి కోసమేనని ప్రభుత్వం ఆరోపిస్తోంది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనే పరిశ్రమల తరలింపుపై జీవో జారీ అయిన విషయాన్ని గుర్తు చేస్తూ, అప్పట్లో ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదని మంత్రి ప్రశ్నించారు. అంతేకాదు, గత పాలనలో ప్రభుత్వ భూములను ప్రైవేట్ చేతుల్లో పెట్టే ప్రయత్నాలు జరిగాయని కూడా సభలో ప్రస్తావించారు. ఇప్పుడు మాత్రం ప్రజల ఆరోగ్యం కోసం తీసుకొచ్చిన విధానాన్ని వక్రీకరిస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి అంటే కేవలం భవనాలు, రహదారులు మాత్రమే కాదని, శుద్ధ గాలి, స్వచ్ఛమైన నీరు కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం భావిస్తోంది. గాలి, నీరు కలుషితమైతే భవిష్యత్ తరాలకు బంగారు గిన్నెలో విషం పెట్టినట్టేనని మంత్రి చేసిన వ్యాఖ్య సభలో చర్చనీయాంశమైంది. ప్రపంచంలోని అనేక దేశాలు కాలుష్య నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుని ఫలితాలు సాధించాయని, చైనాలో అమలు చేసిన బ్లూ స్కై ప్రోగ్రాం ద్వారా కొద్ది సంవత్సరాల్లోనే కాలుష్యం గణనీయంగా తగ్గిందని ఉదాహరణగా పేర్కొన్నారు. హిల్ట్ విధానం కూడా అలాంటి దీర్ఘకాలిక శస్త్రచికిత్స లాంటిదని ప్రభుత్వం చెబుతోంది. ఇది ఈ రోజు రాజకీయ లాభాల కోసం కాదు, రాబోయే తరాల ఊపిరి కోసం తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేసింది. ఇప్పుడైనా నగరం మేల్కొని నిర్ణయాలు తీసుకోకపోతే, రేపు ప్రతి ఇంట్లో నెబ్యులైజర్ అవసరం అయ్యే పరిస్థితి వస్తుందని హెచ్చరిక స్పష్టంగా వినిపిస్తోంది. హైదరాబాద్ ఢిల్లీలా మారకముందే ఆపడం మన చేతుల్లోనే ఉందన్న సందేశంతో ఈ చర్చ ముగిసింది.

# 'నాకు నంబర్ టూ చాలు'

**మంత్రి పదవిపై ఆసక్తి లేదన్న టీపీసీసీ చీఫ్**

**పార్టీలో తన పాత్రపై స్పష్టత**

**పవర్‌కంటే రాజకీయ పరిధే ముఖ్యమన్న వ్యాఖ్య**

**అసెంబ్లీ లాబీలో ఆసక్తికర సంభాషణ**

**బీసీ సీఎం ప్రస్తావనకు స్పందన**

**హెూం మంత్రి వ్యాఖ్యలతో హాస్య వాతావరణం**

**సభా రాజకీయాల్లో సంకేతాల చర్చ**



హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాల్లో తన స్థానం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చకు తెరలేపారు. 'రాష్ట్రంలో నేను నంబర్ టూ' అని వ్యాఖ్యానించిన ఆయన, మంత్రి పదవి తనకు అవసరం లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎవరినీ మంత్రి పదవి ఇవ్వాలని కోరలేదని, భవిష్యత్తులోనూ అలాంటి ఆలోచన లేదని చెప్పారు. అధికార పదవులకంటే పార్టీ బాధ్యతలే తనకు ముఖ్యమన్న సంకేతాన్ని ఈ వ్యాఖ్యల ద్వారా ఇచ్చారు. అసెంబ్లీ లాబీలో విప్ రామచంద్రనాయక్‌తో కలిసి వస్తున్న సమయంలో విలేకరులు చేసిన సరదా వ్యాఖ్యకు స్పందించిన మహేశ్‌గౌడ్, తన రాజకీయ దృష్టికోణాన్ని వివరించారు. మంత్రి అయితే ఒకే శాఖ పరిమితమవుతుందని, ప్రస్తుతం మాత్రం అన్ని శాఖల పనితీరును తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. ఇదే తనకు ఎక్కువ సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరోగ్యం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమెతో ఫోన్‌లో మాట్లాడినట్లు, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వివరించారు. పార్టీ నేతగా తన బాధ్యతల్లో భాగంగానే ఆమెను పరామర్శించానని చెప్పారు. ఈ సంభాషణల మధ్య అసెంబ్లీ ప్రాంగణంలో రాజకీయ హాస్యానికి కూడా చోటు దక్కింది. అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, రాష్ట్రంలో బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావాలన్న తన అభిప్రాయాన్ని మహేశ్‌ను ఉద్దేశించి వ్యక్తం చేశారు. దీనికి మహేశ్‌గౌడ్ స్పందిస్తూ, ప్రతి ఒక్కరికీ అభిప్రాయం వ్యక్తపరిచే స్వేచ్ఛ ఉందని సమాధానం ఇచ్చారు. తాను ఎప్పటికైనా హెూం మంత్రిని అవుతానని రాకేశ్‌రెడ్డి ధీమాగా చెప్పడంతో అక్కడున్న నేతల మధ్య నవ్వులు పూశాయి. దీనిపై ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యంగ్యంగా స్పందిస్తూ, అమిత్‌షాను తప్పించి రాకేశ్‌రెడ్డిని కేంద్ర హెూం మంత్రిగా నియమిస్తారేమోనని వ్యాఖ్యానించారు. ఈ మాటలు సభా వాతావరణాన్ని కాసేపు హాస్యంగా మార్చాయి. ఇదే సమయంలో బీఆర్ఎస్ వాకౌట్‌పై వచ్చిన ప్రశ్నలకు కూడా స్పందనలు వచ్చాయి. వాకౌట్ చేసిన ఎమ్మెల్యేలు సభలోనే ఉన్నారన్న విలేకరుల ప్రస్తావనకు అవునని దానం నాగేందర్ అంగీకరించారు. అనర్హత ముప్పు, మళ్లీ ఎన్నికలు ఎదుర్కోవాల్సి వస్తే ఏమిటన్న ప్రశ్నకు, దేనికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. మొత్తంగా చూస్తే, ఈ వ్యాఖ్యలన్నీ రాష్ట్ర రాజకీయాల్లో అధికార ఆశల కంటే వ్యూహాత్మక స్థానాలకే ప్రాధాన్యం పెరుగుతోందని సూచిస్తున్నాయి. పదవులకంటే ప్రభావమే ముఖ్యమన్న భావనను మహేశ్‌కుమార్‌గౌడ్ మాటలు స్పష్టంగా ప్రతిబింబించాయి. ఇది కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల్లోనూ, రానున్న రోజుల చర్చల్లోనూ కొత్త అర్థాలను జోడించనుంది.

# మదురో దంపతులపై అంతర్జాతీయ కలకలం



వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురో, ఆయన భార్య సిలియా మదురో వ్యవహారం అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఆకస్మిక పరిణామాల మధ్య అమెరికా ప్రభుత్వం మదురో దంపతులను సోమవారం న్యూయార్క్‌లోని మన్‌హటన్ ఫెడరల్ కోర్టులో ప్రవేశపెట్టింది. డ్రగ్ ట్రాఫికింగ్, అక్రమ ఆయుధాల కలిగి ఉన్నారన్న ఆరోపణలపై సాగిన విచారణలో తాము పూర్తిగా నిర్దోషులమని మదురో దంపతులు కోర్టులో స్పష్టం చేశారు. ఈ కేసు ఇప్పటికే అమెరికాఉవెనెజువెలా సంబంధాలను మరింత ఉద్రిక్తంగా మార్చగా, తాజాగా స్విట్జర్లాండ్ తీసుకున్న కీలక నిర్ణయం మరో పెద్ద షాక్‌గా మారింది. అమెరికా అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మదురో దంపతులను బ్రూక్లిన్ జైలు నుంచి సోమవారం ఉదయం మన్‌హటన్ ఫెడరల్ కోర్టుకు తరలించారు. ఉదయం 7 గంటల 15 నిమిషాల సమయంలో వారిని తొలుత జైలు నుంచి సమీపంలోని క్రీడా మైదానంలో ఉన్న హెలికాప్టర్ వద్దకు తీసుకువెళ్లారు. అక్కడి నుంచి హెలికాప్టర్ న్యూయార్క్ హార్బర్ మీదుగా మన్‌హటన్ హెలిప్యాడ్‌కు చేరుకుంది. అనంతరం సాయుధ వాహనంలో మదురో దంపతులను కోర్టు ప్రాంగణానికి తరలించారు. నీలం రంగు జైలు దుస్తుల్లో వారు కోర్టులోకి ప్రవేశించడంతో ఈ దృశ్యాలు ప్రపంచవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించాయి. వాస్తవానికి మదురో దంపతుల విచారణ మధ్యాహ్నం ప్రారంభమైంది. అంతకుముందు సుదీర్ఘ న్యాయ ప్రక్రియ సాగింది. విచారణ సమయంలో నికొలస్ మదురో తనను అక్రమంగా బంధించి అమెరికాకు తీసుకొచ్చారని వాదించేందుకు ప్రయత్నించారు. అయితే న్యాయమూర్తి వెంటనే జోక్యం చేసుకుని, కేసులో ఉన్న ఆరోపణలకే పరిమితమై వాదనలు వినిపించాలని సూచించారు. కోర్టు ఆదేశాలతో మదురో తన వాదనను మార్చుకొని, ఆరోపణలను ఖండించడంపైనే దృష్టి పెట్టారు. "నేను నిర్దోషిని. నేను ఎలాంటి తప్పు చేయలేదు. నేను గౌరవప్రదమైన వ్యక్తిని, నా దేశానికి అధ్యక్షుడిని" అని మదురో కోర్టులో స్పష్టం చేశారు. డ్రగ్స్ రవాణాతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన న్యాయమూర్తి ఎదుట స్పష్టంగా చెప్పారు. ఇదే తరహాలో ఆయన భార్య సిలియా మదురో కూడా తాను నిర్దోషినని, ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. మదురో దంపతులు స్పానిష్‌లో వాదనలు వినిపించగా, కోర్టులోని అధికారిక ట్రాన్స్‌లేటర్ వాటిని ఆంగ్లంలోకి అనువదించారు. అయితే మదురో తరఫు న్యాయవాదులు మాత్రం, ఆయన ఒక సార్వభౌమ దేశానికి అధ్యక్షుడు కావడంతో అరెస్టు నుంచి రక్షణ (ఇమ్యూనిటీ) వర్తించాల్సి ఉందని వాదిస్తున్నారు. ఈ అంశాన్ని కోర్టులో విస్తృతంగా లేవనెత్తనున్నట్లు వారు తెలిపారు. మరోవైపు, విచారణ సమయంలో కోర్టు సమీపంలో కొంతమంది అమెరికా వ్యతిరేక కార్యకర్తలు ఆందోళనకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా, మదురోకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. స్విట్జర్లాండ్ ప్రభుత్వం సోమవారం కీలక నిర్ణయం తీసుకుని, మదురోకు మరియు ఆయనకు సన్నిహితులకు సంబంధించిన స్విస్ ఆధారిత ఆస్తులన్నింటినీ తక్షణమే ఫ్రీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని స్విస్ ఫెడరల్ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ (ఠ) వేదికగా అధికారిక ప్రకటన విడుదల చేసింది. మదురోకు లేదా ఆయనతో సంబంధం ఉన్న వ్యక్తులకు స్విట్జర్లాండ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాలు, ఆస్తులు అన్నింటినీ నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయాన్ని మరింత వివరంగా తెలియజేస్తూ స్విస్ ప్రభుత్వం ఒక అధికారిక ప్రెస్ రిలీజ్‌ను కూడా విడుదల చేసింది. జనవరి 5, 2026 (స్థానిక కాలమానం ప్రకారం)న స్విస్ ఫెడరల్ కౌన్సిల్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొంది. మదురోతో పాటు ఆయనకు సన్నిహితంగా ఉన్న వ్యక్తులు స్విట్జర్లాండ్‌లో కలిగి ఉన్న ఆస్తులు దేశం వెలుపలికి తరలిపోకుండా నిరోధించడమే ఈ చర్య యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపింది. భవిష్యత్తులో న్యాయ ప్రక్రియల ద్వారా ఈ ఆస్తులు అక్రమంగా సంపాదించబడ్డవని తేలితే, వాటిని వెనెజువెలా ప్రజల సంక్షమానికి ఉపయోగించేలా చర్యలు తీసుకుంటామని కూడా వెల్లడించింది. అయితే ఈ ఆస్తుల ఫ్రీజ్ నిర్ణయం ప్రస్తుత వెనెజువెలా ప్రభుత్వ సభ్యులకు వర్తించదని స్విస్ ప్రభుత్వం స్పష్టం చేసింది. 2018 నుంచే వెనెజువెలాపై అమల్లో ఉన్న ఆంక్షలకు ఇది అదనమని పేర్కొంది.



## ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో బిఆర్ఎస్ నేత పల్లపు గోవర్ధన్

## బిఆర్ఎస్ నేత నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని బిఆర్ఎస్ నాయకులు పల్లపు గోవర్ధన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు భవనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నాగార్జునసాగర్ శాసనసభ్యులు రఘువీర్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు, మందుల సామెల్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, తదితర ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ నాయకులు పల్లపు గోవర్ధన్ నివాసంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలపై పలు ఆసక్తికర రాజకీయ విషయాలపై మాట్లాడుకోవడం జరిగింది



## ప్రజా జీవితంలో గీతంరావు మరిన్ని పదవులు అధిరోహించాలి

### ::: బిజెపి సీనియర్ నేత కొయ్యాడ నర్సింగరావు

హైదరాబాద్, వార్త మిర్రర్ : బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీతం రావును కలిసి బిజెపి సీనియర్ నేత కొయ్యాడ నర్సింగ్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గీతం రావు ప్రజా జీవితంలో కొనసాగుతూ మరిన్ని ఉన్నత పదవుల్ని అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గీతం రావుకు అయోధ్య శ్రీరాముని ప్రతిమను బహుకరించారు. గీతం రావు ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాధవి, బిజెపి నాయకులు పందిళ్ళ ప్రసాద్, నరహరి, శ్రీనివాస్ కంజర్ల, గోపి సాయి, తలారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హామీల హంగామా హంగర్ పాలన

కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా కేటీఆర్ ఘాటు విమర్శలు గుప్పించారు. పాలనపై అవగాహన లేకుండా మాటల తూటాలతోనే ప్రభుత్వం నడుపుతున్నారని, ప్రాజెక్టుల భౌగోళిక స్థితి కూడా తెలియని నాయకుడు రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకెళ్తాడని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల పాలనలో ప్రజలకు ఏమిచ్చారో కాంగ్రెస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో రేవంత్‌రెడ్డిని పోల్చడం రాజకీయ అవివేకమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన నాయకుడితో పోల్చుకునే స్థాయి ప్రస్తుత ముఖ్యమంత్రికి లేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు వంటి పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలిపిన నాయకుడిని అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అయోమయం పెరుగుతోందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. చెక్‌డ్యాంల పరిస్థితి, వ్యవసాయ రంగంలో గందరగోళం, హామీల అమలులో నిర్లక్ష్యంఖశ్రీశ్రీ ఇవన్నీ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయని అన్నారు. పాలిచ్చే ఆవును వదిలేసి తన్నే గేదెను తెచ్చుకున్నట్లుగా రాష్ట్ర పరిస్థితి తయారైందని ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని పాలన ఎక్కువకాలం నిలవదన్న హెచ్చరికను కేటీఆర్ తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. మాటలతో కాదు, పనులతోనే పాలనను నిరూపించుకోవాలని ఆయన సూచించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్‌మీట్‌తోనే ప్రత్యర్థులను ఇబ్బందికి గురిచేసే స్థాయిలో ఉన్నారని వ్యాఖ్యానిస్తూ, అనుభవంఉదృష్టి మధ్య తేడాను ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని చెప్పారు. ఈ రాజకీయ దాడుల మధ్య అసలు ప్రశ్న మాత్రం ప్రజలదే. హామీలకు ఓటు వేసిన ప్రజలకు ఇప్పటివరకు ఏమి దక్కింది? పాలనపై పెరుగుతున్న అసంతృప్తికి ప్రభుత్వం ఎలా సమాధానం చెబుతుంది? అనే సందేహాలు బలపడుతున్నాయి. హామీల హంగామా ముగిసి, బాధ్యతల రాజకీయానికి ఎప్పుడు మారుతారన్నది రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనుంది.

## ఆరోపణలకైనా.. విచారణకైనా వెనుకాడం

వ్యూహమని వారు పేర్కొన్నారు. లీజు హక్కులతో ఉన్న భూములకు ఈ పాలసీ వర్తించదని, పూర్తిస్థాయి యాజమాన్యం ఉన్న భూములకే పరిమితమని స్పష్టం చేయడం ద్వారా సందేహాలకు సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం ఇంకా అనుమానాలనే వ్యక్తం చేస్తున్నాయి. పాలసీకి చట్టబద్ధత ఉందా? భూములు ప్రభుత్వవా, ప్రైవేటువా? తరలించే పరిశ్రమలకు సరైన ప్రత్యామ్నాయం ఉందా? వంటి ప్రశ్నలు సభలో వినిపించాయి. పర్యావరణ అధ్యయనాలు పూర్తిగా జరగకుండానే నిర్ణయాలు తీసుకున్నారని విమర్శలు వచ్చాయి. ప్రభుత్వం మాత్రం ఇవన్నీ అమలులో తేలిపోతాయని ధీమా వ్యక్తం చేస్తోంది. చివరికి ఈ చర్చ ఒక విషయం స్పష్టంగా చెబుతోంది. హైదరాబాద్ అభివృద్ధి దిశలో కీలక మలుపులో నిలిచింది. కాలుష్యాన్ని నిర్లక్ష్యం చేస్తే నగరం ఊపిరాడని స్థితికి చేరుతుంది. అదే సమయంలో నిర్ణయాల్లో పారదర్శకత లేకపోతే విశ్వసనీయత దెబ్బతింటుంది. విచారణకైనా వెనుకాడమన్న ప్రభుత్వ సవాల్ ఈ రెండు మధ్య సమతుల్యత సాధించాలనే ప్రయత్నంగా కనిపిస్తోంది. హిల్ట్ పాలసీ నిజంగా భవిష్యత్ తరాల ఊపిరికి పునాదా, లేక రాజకీయ యుద్ధానికి మరో అస్త్రమా అన్నది కాలమే తేల్చాలి.

# లిపి లేని భాషలకు లిపి సృష్టించాలి : ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి

### భాష లేకపోతే ప్రపంచం చీకట్లో ఉంటుంది: ఆర్ట్స్ డీన్ ప్రొ. లింగప్ప గొనాల్

### రానున్న రోజుల్లో భాషాశాస్త్రానికి మంచి అవకాశాలు: ప్రిన్సిపాల్ ప్రొ . కాసిం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 6...ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో భారతీయ భాషా సమితి సహకారంతో "భారతీయ భాషా పరివారు అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారం ఆర్ట్స్ కాలేజీలో ప్రారంభమైంది. ఈ సదస్సుకుకు ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. లిపి లేని భాషలకు లిపి సృష్టించే బాధ్యత భాషా పరిశోధకులు తీసుకోవాలని కోరారు. నేటి ఆధునిక కాలంలో నిరంతర అధ్యయనం లేకపోతే, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోకపోతే తీవ్ర నష్టం జరుగుతుందని, అలాంటి వారిని నిరక్షరాస్యులుగా కూడా అనవచ్చని అభిప్రాయపడ్డారు. ఇంజినీరింగ్, టెక్నాలజీ విద్యతో పాటు, సామాజిక, భాష శాస్త్రాలు నేటి సమాజానికి అవసరమే అని స్పష్టం చేశారు. పరిశోధన ప్రాజెక్టు లు సాధించాలని, అలాగే రీసెర్చ్ పేపర్స్ ను పబ్లిష్ చేయాలని, దీంతో యూనివర్సిటీకి ఎన్ ఐ ఆర్ ఎఫ్, న్యాక్ వంటి సంస్థలతో మంచి ర్యాంక్ లు వస్తాయన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నీ మరింత ముందుకు తీసుళ్లేందుకు వీసీ తో పాటు అందరం కలిసి కృషి చేయాలన్నారు. సదస్సుకు హాజరైన ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ లింగప్ప గొనాల్ మాట్లాడుతూ... భాష లేకపోతే సమాజం చీకట్లో ఉంటుందని అన్నారు. భాషలోని మాండలిక పదాలు ప్రాంతీయ గుర్తింపును చాటుతాయని తెలిపారు. దేశంలోని భాషా సమూహాలపై పరిశోధనలు జరుగుతున్నాయని, వాటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. సదస్సుకు మరో అతిథిగా హాజరైన ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సీ కాసిం మాట్లాడుతూ...లింగ్విస్టిక్స్ డిపార్ట్‌మెంట్ నిరంతరం బోధన, పరిశోధనపై దృష్టి పెడుతోందని తెలిపారు. భాష లేకుండా ప్రపంచం ముందుకు సాగలేదని, రానున్న కాలంలో భాషాశాస్త్రానికి మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. భారతీయ ఆత్మ ఇంగ్లీష్ మీడియంతో వ్యక్తం కాలేదనిజాతీయ విద్యా విధానంలో పేర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. గోండి, లంబాడా, చెంచు భాషలకు లిపి లేదని, అలాంటి భాషలకు లిపి తయారు చేయగలిగేది భాషాశాస్త్రవేత్తలే అని వివరించారు. సదస్సు ఉద్దేశ్యాలను, లక్ష్యలను గురించి సదస్సు డైరెక్టర్ డాక్టర్. కొర్రా బాలు నాయక్ వివరించారు. సదస్సుకు హాజరైన్న. ప్రభాకరరావు కీలక ఉపన్యాసం చేశారు. అంతకుముందు లింగ్విస్టిక్స్ శాఖ రీసెర్చ్ పేపర్స్ 50వ సంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సదస్సు కో డైరెక్టర్లు డా.సుశీల్ కుమార్, డా . సిఎస్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ కొండ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా యూరియా సరఫరా చేయాలి

### వేములపల్లి మండల బిజెపి



మిర్యాలగూడ , జనవరి 6:-( వార్త మిర్రర్) రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చెయాలని బిజెపి వేములపల్లి మండల అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ హేమలత, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ లకు వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పెదమాం భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎప్పుడూ లేని విధంగా యూరియా కొరత తీవ్రంగా గత రెండు సంవత్సరాల నుంచి ఏర్పడిందని ప్రభుత్వం ముందు చూపు లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమానంగా యూరియా పంపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూరియా పక్కదారి పడుతుందని నూతనంగా తీసుకొచ్చిన ఆన్లైన్ విధానం వల్ల కౌలు రైతులు, పట్టా భూమి లేని రైతులు, నిరక్షరాస్యులు, మహిళా రైతులు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని ఆన్లైన్ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా అవస్థపడుతున్నారని తక్షణమే ఆన్లైన్ విధానం తొలగించి పాత విధానం ప్రకారం రైతులకు ఎటువంటి అక్రమాలకు గురికాకుండా మండలంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలకు ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజీ సత్యనారాయణ యాదవ్, పెదమాం వెంకన్న, బిజెపి వార్డు సభ్యులు పగిడిపల్లి సోమయ్య, బిజెపి సీనియర్ నాయకులు బొల్లెద్దు లవయ్య, మండల పార్టీ నాయకులు ఈట మహేష్, పెదమాం వెంకటేశ్వర్లు, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, నిమ్మనగోటి మహేష్, సతీష్, శివ, రమేష్ పాల్గొన్నారు



## నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హాఫీజ్పేట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలతో నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వినాయక నగర్ లో ప్రారంభోత్సవానికి వై రవీంద్ర కుమార్ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ప్ ప్రసాద్ , లీల ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ప్ ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ప్ ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ప్ చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ నాని, పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ట్రాన్స్ లొకేషన్ పద్ధతిలో నాటిన

## చెట్ల ప్రాధాన్యత, సంరక్షణ పై విద్యార్థులకు అవగాహన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధిజనవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలోనే గల వాగు ఒడ్డున ఉన్న శ్రీ గంగమ్మ గుడి పార్కుకు పిక్‌నిక్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా పార్కులో ఉన్న చెట్లపై విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపాధ్యాయులు పర్యావరణ అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా, ట్రాన్స్ లొకేషన్ పద్ధతి ద్వారా అంటే ఎక్కడో ఒకచోట ఉన్న పెద్ద చెట్లను జాగ్రత్తగా తీసి, మరోచోట తిరిగి నాటి పెంచే విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ విధానం వల్ల చెట్లు నశించకుండా కాపాడబడటమే కాకుండా, కొత్త ప్రదేశంలో తిరిగి జీవం పొంది పెరుగుతాయని తెలియజేశారు. ప్రకృతిని సంరక్షంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ఉపాధ్యాయులు సందేశం ఇచ్చారు. ట్రాన్స్ లొకేషన్ ద్వారా పార్క్ ను ఏర్పాటు చేయడం లో జాతీయవాది, ప్రకృతి ప్రేమికుడు ప్రకృతి ప్రేమికుడు సుంకిశాల సత్యం కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఉపాధ్యాయులు పాల్గొని పంచమహావృక్షల ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి కొమ్ము ఆదిరెడ్డి, ఆర్.యు.పి.పి జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, రమేష్ రెడ్డి, జీయావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా గణేష్

## ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

మియాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని వివేకానంద సేవా సంఘం వారు నిర్వహిస్తున్న ఓం సాయి వృద్ధాశ్రమం లో ని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ళు ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ పరిధిలో బోగస్

## ఓట్లు తొలగించి ఎన్నికలు నిర్వహించాలి

మిర్యాలగూడ, జనవరి 6:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో బోగస్ ఓట్లు తొలగించకుండా ఎన్నికలకు సిద్ధం కావడం దారుణమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ డి. మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మునిసిపల్ అధికారులు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించగా తాము మరికొంత మంది బోగస్ ఓట్లు సుమారు 13,000 వరకు ఉన్నాయని అందులో 8వ వార్డులో ఎక్కువ చెప్పగా, ఆధారాలతో చూపగా అది రెవిన్యూ శాఖ పరిధిలోనిదని వారికి నివేదిస్తానని కమీషనర్ చెప్పారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి తొలగించాలని కోరుతున్నా అలాగే ఉంచారన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసినప్పుడు అన్ని పార్టీల అభిప్రాయం తీసుకుని అమలు చేసే ఆలోచన లేనప్పుడు అఖిల పక్ష సమావేశం నిర్వహించడం అవసరం లేదన్నారు. సమావేశం నిర్వహించడం అనవసరమన్నారు. వారి వెంట సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, రిటైర్డ్ ఎఇ కంచి సత్యనారాయణ తదితరులున్నారు.



## బీసీ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ లో రంగోలి కార్యక్రమం విజయవంతం - బీసీ ఎస్ఎఫ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 6 .... ఉస్మానియా యూనివర్సిటీ లో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్బంగా రంగోలి పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ లోని ఆర్ట్స్, సైన్స్, లా డిపార్ట్మెంట్స్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున రంగులతో తమ ముగ్గులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అందరూ విద్యార్థులు సహజమైన రంగులతో చాలా బాగా ముగ్గులు వేసి, ఒకరి ఒకరు అన్నట్లుగా పోటీ పడ్డారు. ఈ కార్యక్రమం లో ముగ్గుల పోటీలను న్యాయం నిర్ణ నేతలుగాఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కొండ నాగేశ్వర్ సార్, ఆర్ట్స్ కళాశాల డా. శ్యాముల్ సార్ బీసీ సెల్ డైరెక్టర్ మాధురి, అర్కిఆయాలజీ, ప్రొఫెసర్ జయశ్రీ, ఆర్ట్స్ కళాశాల పీఆర్వో డా. పరందాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మొదటి బహుమతి సైన్స్ డిపార్ట్మెంట్లో ఫోరెన్సిక్ సైన్స్ కి గెలుపొందారు. రెండవ బహుమతి మాథ్స్ డిపార్ట్మెంట్ కి గెలుపొందారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేసిన అన్ని రకాల విద్యార్థులకి అందరికి ధన్యవాదములు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి నాయకులు నూకల మధు, పవన్, శ్రీధర్ యాదవ్, రాఘవేంద్ర, అరుణ్, మనోజ్, సాయి కిరణ్, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదారం గ్రామానికి ఎంపీ డీకే అరుణ రాక

### - ఎంపీ నిధులతో వాటర్ ప్లాంట్ మంజూరు

### - బీజేపీ ఊర్కొండ మండల అధ్యక్షుడు కటికే రాజేందర్ గౌడ్



కల్వకుర్తి, జనవరి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- గ్రామాల అభివృద్ధే దేశ అభివృద్ధి అనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామ స్థాయికి తీసుళ్లేందుకు పాలమూరు ఎంపీ డీకే అరుణ నిరంతరం కృషి చేస్తున్నారని బీజేపీ ఊర్కొండ మండల అధ్యక్షుడు కటికే రాజేందర్ గౌడ్ తెలిపారు.ఎంపీ నిధులతో మాదారం గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఇది కీలక ముందడుగుగా ఆయన పేర్కొన్నారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం రోజున పాలమూరు ఎంపీ డీకే అరుణ మాదారం గ్రామానికి రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కటిక రాజేందర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు



## కేంద్ర హెూం సహాయ మంత్రిని కలిసి

## బీజేపీ యువ నాయకులు : బోల్గం దివాకర్ గౌడ్

కల్వకుర్తి జనవరి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:-కేంద్ర హెూం సహాయక మంత్రి తెలంగాణ బిజెపి నాయకులు బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన యువ నాయకుడు బలగం దివాకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, యువత పాత్ర, అలాగే రాబోయే ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల యువతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు యువ నాయకులు ముందుకు వచ్చి బాధ్యతలు స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.అలాగే ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షమ పథకాలుపేదల సంక్షమం, రైతుల మేలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సాధికారత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలను క్షత్రస్థాయిలో ప్రజల్లోకి తీస్కుళ్లడంలో యువ నాయకులు కీలక పాత్ర పోషించాలి అని సూచించారు.ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన కల్పిస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, జాతీయవాద దృక్పథన్ని గ్రామగ్రామాన ప్రజల్లోకి తీస్కుళ్లాల్సిన బాధ్యత యువత పై ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు.కష్టపడి పనిచేసే యువ నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.



## స్వతంత్ర సర్పంచ్ బాలునాయక్ బిఆర్ఎస్‌లో చేరిక

### కండువా కప్పి ఆహ్వానం.. మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జనవరి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:- మాడ్గుల మండలం జైరాం తండాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించిన బాలునాయక్ ని ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాలునాయక్ ని శాలువాతో సత్కరించి, బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ..బాలునాయక్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షమమే లక్ష్యంగా పనిచేసే నాయకులకు బిఆర్ఎస్ పార్టీలో ఎల్లప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని పేర్కొన్నారు. జైరాం తండా అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ సన్మాన కార్యక్రమంలో రాజవర్ధన్ రెడ్డి, నాగిళ్ల గ్రామ సర్పంచ్ సంతోష్, రాజగౌడ్, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, రూపా దేవిలాల్ నాయక్, శంకర్ నాయక్‌తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవముగింపు సభ జయప్రదం చేయాలి

## సిపిఐ నేత బంటు

మిర్యాలగూడ ,జనవరి 6:-( వార్త మిర్రర్)100 సంవత్సరాల అఖిలభారత స్థాయి ముగింపు ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో లక్షలాదిమందితో సిపిఐ బహిరంగ సభ నిర్వహిస్తామని40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని, వేలాది మందితో జన సేవాదళ్ కవాతులు ప్రదర్శనలు నిర్వహిస్తారని న్నారు.యూపీఎ ప్రభుత్వంలో చారిత్రాత్మక సమాచార హక్కు చట్టం ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం తీసుకురావడానికి సిపిఐ కృషి చేసి చట్టం ద్వారా దేశంలో గిరిజన బలహీన వర్గాలకు చెందిన 50 లక్షల పైగా కుటుంబాలు కోటి ఎకరాలు భూమిపై హక్కు పొందెందుకు సిపిఐ పోరాడిందన్నారు. మోడీ ప్రభుత్వం 2014లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు ధరలు తగ్గిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారులకు వచ్చి బిజెపి అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారాన్ని నిలబెట్టుకుంటూ వస్తుందన్నారు. దశాబ్దాలుగా ప్రజలు కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి, బ్యాంకులు, టెలికాం, గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలను సైతం ప్రైవేటుకు కట్టబెట్టిందన్నారు. దేశ సంపదను బడా బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఆదాని అంబానీలాంటివారికి దోచిపెడుతున్నారన్నారు. సంపన్నులు మరింత సంపన్నులుగా అవుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారు. వీటి రద్దు కొరకు సిపిఐ పార్టీ నిరంతరం




పోరాడుతుందని దేశంలో కమ్యూనిస్టుల ఐక్యత వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ఐక్యత గురించి సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. భారీ బహిరంగసభకు అన్ని వర్గాల ప్రజలు శ్రేయోభిలాషులు రైతులు వ్యాపారులు ఉద్యోగులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలన్నారు కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజన్నపల్లి రామలింగం మండల సమితి సభ్యులు ఎండి.సయీద్ వలపట్ల వెంకన్న, దాసర దుర్గమ్మ, ఎస్కే షమీం, బంటు రాజేశ్వరి, బంటు బుచ్చయ్య పాల్గొన్నారు

# యూరియా సరఫరాలో రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్త తీసుకోవాలి

## సరఫరా ఆన్లైన్ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





మిర్యాలగూడ జనవరి 6:-( వార్త మిర్రర్) యూరియా సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం అయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఉన్న తుంగపహాడ్ మార్క్ఫెడ్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణంలో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఎరువుల విక్రయాలు ఆన్లైన్లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తో రబీ వ్యవసాయ ప్రణాళికపై సమీక్షంచారు. కాగా ఈ రబి సీజన్ కు సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని, గోదాంలో 10,000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3,000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ పై కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, ఇంచార్జి మిర్యాలగూడ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.సైదానాయక్ ఉన్నారు.

# విద్యార్థుల్లో శ్రవణ భాషణ సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది..

## - ఏఫ్పిల్ ఫర్ ఎఫ్ ఎల్ ఎన్ ఏఐ బేసేడ్ లెర్నింగ్ క్లాస్ను ప్రారంభి..ఎం ఈ ఓ-బాసు నాయక్




వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి జనవరి 06 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల విద్యలో చేపట్టిన ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఎ ఐ) లొ భాగంగా మంగళవారం మూసా నగర్ నందనవనం ఉన్నత పాఠశాలలో సరూర్నగర్ ఎం ఈ ఓ బాసు నాయక్ మరియు చంపాపేట్ జి హెచ్ ఎం విజయ ముఖ్యఅతులుగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శ్రవణ భాషణ సామర్థ్యాలను మెరుగుపరచడానికి చదవడంలో దారాలతను పెంపొందించుటకు దోహదపడతాయని అలాగే గణిత కార్యకలాపాలలో నైపుణ్యాలను బలోపేతం చేయడానికి అనుకూలం మరియు ఆకర్షనీయమైన అభ్యాస కృత్యాలను అందిస్తుంది అన్నారు ఏ ప్పిల్ లొ ముఖ్యంగా రెండు అంశాలు ఉంటాయి 1) ఏ ఎల్ ఎల్ ఒ అసిస్టెడ్ లాంగ్వేజ్ లెర్నింగ్, 2) ఏ ఎం ఎల్...అసిస్టెడ్ మాథ్స్ లెర్నింగ్ ఈ సాఫ్ట్వేర్ విద్యార్థుల ప్రసంగాన్ని విని వారి ఉచ్చరణ మరియు గ్రహణ శక్తిని అంచనా వేస్తుంది వాటిని సరిదిద్దీ అభిప్రాయాన్ని అందిస్తుంది పట్టణ నైపుణ్యాలను మెరుగుపరచడానికి వ్యక్తిగత అభ్యాస కృత్యాలను వస్తుంది అన్నారు పాఠశాలలో అమలుపరచు విధానం :-3,4,5 తరగతులకు వారానికి కనీసం 2 సెషన్స్ను ఏర్పాటు చేయాలి. ప్రతి సబ్జెక్టుకు వారానికి కనీసం 2 ఉండేలా చూసుకోవాలి. ఒక్కొక్క సెషన్ కి 20 నిమిషాల సమయం కేటాయించాలి. విద్యార్థులు పెన్ ఆధారంగా లాగిన్ లింక్:- https://ts:the-axl.ail లాగిన్ అవ్వాలి. దీనికి సంబంధించిన విద్యార్థుల హాజరు ఁ వారి సాధన ఫలితాలను రిజిస్టర్లు లో రికార్డ్ చేసుకోవాలి, అంతిమ లక్ష్యం :- పునాది సామర్థ్యాలను పెంపొందించడం ఇది విద్యార్థులకు ఆత్మవిశ్వాసం ప్రేరణ మరియు మెరుగైన అభ్యాస ఫలితాలను నిర్మిస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే ప్రభాకర్ రావు మండల అధ్యక్షుడు ఎస్ మధుసూదన్ గౌడ్ మండల కార్యదర్శి వినయ్ కుమార్ పాఠశాల ఏ ఏ పీ సి చైర్మన్ రేణుక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు టి రజితమ్మ ఎల్ మాధవి రఘునందన్ రావు రజనీకాంత్ రెడ్డి సత్య రావు నరసింహారావు వీరన్న సునీత నిఖిల కవిత అంకుష్ ఫర్జానా పారిజాత పృథ్వీరాజ్ శ్రీలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దేవరకొండ పోలీస్ సిబ్బందితో “నో హెల్మెట్ నో పెట్రోలు ర్యాలీ

**రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యం**

**పెట్రోల్ బంకులలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయావద్దు**

**దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి**






దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ ::జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా “నో హెల్మెట్ నో పెట్రోలు విధానాన్ని అమలు చేసినట్లు దేవరకొండ సీఐ వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం నాడు దేవరకొండ పట్టణంలో పెట్రోల్ బంకులలో హెల్మెట్ లేనిదే పెట్రోల్ పోయావద్దని పట్టణ మహిళలు పోలీస్ సిబ్బందితో ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూరోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో ఈ నెల 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లే జరుగుతున్నాయని, దీనిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ మాసోత్సవాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలై అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మోటర్ వాహనాల చట్టం 1988 ప్రకారం హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలనే ఉద్దేశంతో “ నో హెల్మెట్ ఉ నో పెట్రోల్ ” అనే నినాదాన్ని జిల్లాలో అమలు చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా ప్రజల ప్రాణాలు కాపాడుటలో వారి వంతు సహకారంగా హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని ఖఅబశ్రీశ్రీచ్చితంగా అమలు చేయాలని వారు తెలిపారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, హెల్మెట్ లేకుండా పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ అందించబడదని సీఐ స్పష్టం చేశారు.అలాగే ప్రతి వాహనదారుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగంతో వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కాబట్టి అటువంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటూనే, అవసరమైన చోట కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని సీఐ వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్యాధికారి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వడ్డలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఆశా డే కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్, డిపిఓ రవీందర్, సిహెచ్ఓ సాగర్ రావు, స్టాఫ్ నర్స్ మౌనిక, ఫార్మసిస్ట్ దీపిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజమణి, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రెస్ క్లబ్,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 6

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలన, యువత చైతన్యం అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి, కడ కుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమం నకు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, డీస్పీ రఘుచంధర్ హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో-కన్వీనర్ గా యలమల గోపీచంద్



దేవరకొండ జనవరి 06 వార్త మిర్రర్ :

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) తెలంగాణ స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ యలమల గోపీచంద్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేవరకొండ కి చెందిన యలమల శ్రీధర్ కుమారుడు గోపిచంద్ తెలంగాణ స్టేట్ హాస్టల్స్ కో-కన్వీనర్ గా నియమితులయ్యారు. ఈనెల ఎ శంషాబాద్లో నిర్వహించిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరు గతంలో దేవరకొండ నగరం కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టినట్టు వివరించారు. అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయినటువంటి విద్యార్థి పరిషత్ దేశప్రేమను కేంద్రంగా ఉంచి, “జాతి ప్రథమ” అనే భావంతో పని చేసే సంస్థలో భాగమైనందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షమం మరియు విద్యారంగం, సంక్షమ హాస్టల్స్ సమస్యలపై నిరంతరం పోరాడి సమస్యలు పరిష్కరించే విధంగా తన వంతు కృషిని అంకితభావంతో కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళ వారం రోజు మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.నియోజకవర్గ పలు డివిజన్ల నుండి అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున వచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ పారిశుధ్య కార్మికులకు, పేదవారికి చీరల పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, రవీందర్ రావు, బుచ్చిరెడ్డి, వసంత్ యాదవ్, నరసింహ యాదవ్, అనంతరెడ్డి, సోందాస్, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, ఆంజనేయులు సాగర్, దేశాల్, సీతారామరాజు, ఓబుల్ రెడ్డి, మహిళా నాయకులు పద్మ ,కవిత, విజయలక్ష్మి ,స్రవంతి సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పడమటి తండాలో రేషన్ షాప్ ను ప్రారంభించిన సర్పంచ్:

## ఎమ్మెల్యే బాలునాయక్ కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ దివ్య శంకర్ నాయక్



డిండి (గుండ్లపల్లి) జనవరి 06 వార్త మిర్రర్:

డిండి (గుండ్లపల్లి) మండలం పడమటి తండా లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామ సర్పంచ్ మునావత్ దివ్య శంకర్ నాయక్ పౌరసరఫరాల దుకాణాన్ని (రేషన్ షాప్) ను ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు ప్రజా పంపిణీ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ మాట్లాడుతూ గత కొంతకాలంగా రేషన్ బియ్యం తీసుకోవడానికి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలనాగ దృష్టికి తీసుళ్లగా వారు సానుకూలంగా స్పందిస్తూ రేషన్ షాపును ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో లబ్ధిదారులందరికి అందుబాటులో రేషన్ షాప్ రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప సర్పంచ్ జయ లక్ష్మణ్ రేషన్ డీలర్ మీటెపల్లి జగన్ రాట్ల పోతు నరేష్ నాయక్ రాత్లావత్ మంజుల సేవా నాయక్ మూడవత్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.